
# పదచదరంగం

సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ డిశంబరు 15, 2006. **కూర్పు : సుశ్రీ.**



**ఆధారములు**

**అడ్డం:**

1. క్రమమైన రీతిలో ఉంచు, చూచుటకు అందముగా ఒప్పు కూర్పు. ఉదాహరణకు "ఆ బొమ్మల ---- ఎంత అందముగా ఉన్నదో!" (4)

5. ఆవు (3)

8. దేవలోకంలో అప్సరసలలో ఒకరు, రంభ, ఊర్వశి, మేనక కాదు. అస్తవ్యస్తముగా. (4)

9. 'సరయూనది'లో మొదటి అక్షరము, 'పక్షులు'లో మధ్య అక్షరము జత కలిసాయి. (2)

10. పువ్వులు అర్థాన్నిచ్చే 3 అక్షరముల మాట. చివరి అక్షరం మాయమై, కుడి ఎడమైంది. (2)

11. వేదములు కాచి వడబోస్తే 'వేదసారము', గీత కాచి వడబోస్తే? (5)

15. సరియైన సమయము. (4)

16. రామదండు, 'నరులు' తో ముగుస్తుంది. (4)

19. చీకటిలో మినుకు, మినుకుమని మెరిసే పురుగులు. (4)

21. నక్షత్రం, బృహస్పతి భార్య పేరు. (2)

23. ఆగ్రహంతో చిందులు త్రొక్కే వాడిని ఇలా అనడం పరిపాటి. శివుడు. (3)

24. పెరుగును ఏమిచేస్తే వెన్న వస్తుంది. (4)

26. వీడు కాదండి. (2)

27. కాంచిపురానికి దగ్గరలో ఉండే ఓ నది. (4)

**నిలువు:**

1. సుగంధము వెదజల్లేది. ఇంగ్లీషులో సెంటు. (3)

2. 'అనులోమ'కు వ్యతిరేకము. క్రిందనుండి పైకి. (3)

3. 'సరిగమ'లో సరి స్థానములోని అక్షరములు (2)

4. 'గరిక'లో పరుషము, 'గతి'ని 'గ' గల్లంతైతే మిగిలే అక్షరము, 'గీత'లో పరుష అక్షరము పోతే మిగిలే అక్షరముల కలయిక. (3)

6. 'అనుసరణ'లో అచ్చు మాయం. (4)

7. ముక్తికోసం 'తలక్రిందులు'గా సాధన చేసేవాడు. (4)

12. తండ్రి తండ్రి లేదా తల్లి తండ్రి. (2)

13. సారము, గురువు, దగా పదములలో మొదటి, మధ్య, తుది అక్షరముల సముదాయము. (3)

14. వర్షములు కురిపించే దేవతా మూర్తి. (4)

17. 'నవమి చంద్రుడు' లో 'వ', 'చం' మాయం.(4)

18. 'కలుగు', 'పలుగు', 'వెలుగు'లలో పోలిక. (2)

21. ముట్టుకున్నాను. (3)

22. 'కడతేర'లో మొదలైన 'కడ' పోయి, మిగిలినది తలక్రిందులైతే! (2)

23. 'వీరు' కాదు, ఆంగ్లంలో యుద్ధం. తలక్రిందులుగా. (2)

25. కొడవలి, ఆవలి, కావలిలలో పోలిక, క్రింద నుండి పైకి. (2)